క్లుప్తంగా

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు



ప్రభుత్వ విప్ రేగా, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న నవిత

మణుగూరురూరల్: ఇంటింటా ఇన్నోవేటర్ ఇన్‌స్పైర్ కార్యక్రమంలో భాగంగా మణుగూరు సీటైప్ ఎక్సలెంట్ పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, జిల్లా ఎస్పీ వినీత్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. విద్యార్థిని మారంరెడ్డి నవిత–రూట్ అలెర్ట్ అంబులెన్స్, ఎండి.రయాన్–ఆటోలైట్ మెకనిజం ఎట్ కల్వర్టు నమూనాలకు గాను ఈ ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ప్రశంసా పత్రాలు అందుకోవడంపై ఎక్సలెంట్ విద్యాసంస్థల చైర్మన్ ఎండి.యూసఫ్ షరీఫ్, కరస్పాండెంట్ ఖాదర్, డైరెక్టర్లు యాకుబ్ షరీఫ్, ముక్కు వెంకటనర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపల్ అంకం సురేష్, ఉపాధ్యాయులు జాన కిరామ్, శ్రావణి, వాల్సలా మోహన్, స్వరూపలు అభినందనలు తెలిపారు.

గులాబీ జెండా ఎగురవేయాలి

చర్ల: రానున్న ఎన్నికల్లో భద్రాద్రి గడ్డపై గులాబీ జెండాను ఎగుర వేసి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని, అందుకోసం నాయకులు, కార్యకర్తలు పట్టుదలతో పని చేయాలని బీఆర్ఎస్ చర్ల మండల అధ్యక్షుడు సోయం రాజారావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికలలను దృష్టిలో ఉంచుకుని నేటి నుంచే నాయకులు, కార్యకర్తలు పట్టుదలతో పని చేయాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. మాజీ ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాలసాని లక్ష్మీనారాయణ చొరవతో మండల అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.2 కోట్లు మంజూరు చేశారని, ప్రాధాన్యతా క్రమంలో ఆ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమావేశంలో సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, మండల ఉపాధ్యక్షులు లంక రాజు, నాయకులు ఎస్‌డి.అజీజ్, తడికల లాలయ్య, దొడ్డి తాతారావు, సీతాపతిరాజు, తోటమల్ల వరప్రసాద్ పాల్గొన్నారు.

శాంతి నెలకొల్పాలని ప్రార్థనలు

భద్రాచలంటౌన్: దేశ సంక్షేమం కోసం, మణిపూర్‌లో శాంతి నెలకొల్పడం కోసం స్వాతంత్ర్య దిన వేడుకల్లో భాగంగా భద్రాచలం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మంగళవారం మాసిదోనియా మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జాతీయ జెండాలను పట్టుకుని హింసను మాని శాంతిని నెలకొల్పాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సోమయ్య, విజయరావు, సాల్మన్ పోషన్ కుమార్, సుందర్ కుమార్, థామస్, ఆమోస్, యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.

పండ్లు, రొట్టెలు పంపిణీ

బూర్గంపాడు: పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో బూర్గంపాడు, మోరంపల్లిబంజర ప్రభుత్వ ఆస్పత్రుల్లో మంగళవారం వ్యాధి బాధితులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఫెలోషిప్ ప్రెసిడెంట్ సీహెచ్ జాన్సన్ ఆధ్వర్యంలో వితరణ చేశారు. ఏఎంసీ చైర్‌పర్సన్ పాడియం ముత్యాలమ్మ, సర్పంచ్ సిరిపురపు స్వప్న, డాక్టర్ నవీన్, డాక్టర్ లక్ష్మీసాహితి, మాజీ జెడ్పీటీసీ భూపెల్లి నర్సింహారావు, పాడియం నరేందర్, టి.మోదీ, జాన్‌విల్సన్, జి.రాఘవులు, రాజారత్నం, డానియేల్, సుజీవరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ వారియర్ అవార్డు



భూపతిరావుకు అవార్డును అందిస్తున్న భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణానికి చెందిన గోళ్ల భూపతి రావుకు స్థానిక ఏఎస్పీ పారితోజ్ పంకజ్ మంగళవారం గ్రీన్ వారియర్ అవార్డును అందజేశారు. భూపతిరావు గత 12 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు. తమ బృందంలో కలిసి మొక్కలు నాటి వాటి సంరక్షణ చేపడుతున్నారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఏఎస్పీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో భూపతిరావుకు గ్రీన్ వారియర్ అవార్డు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో సీఐ నాగరాజు రెడ్డి, ఎస్సైలు వీఎస్.రావు, విజయలక్ష్మి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జెండా పండుగ..



భద్రాచలంఅర్బన్: జాతీయ జెండా ఎగురవేస్తున్న ఇన్‌చార్జ్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ రామారావు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో వేడుకలు జరుపుకున్నారు. అందులో భాగంగా మువ్వన్నెల జెండాను ఎగురవేసి, వందనం చేశారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. పాఠశాలల్లో విద్యార్థులు వేషధారణలు, నృత్యాలతో అలరించారు. వక్తలు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని, ఉద్యమ నాయకుల వీర గాథలను వివరించారు. వారి ద్వారా ప్రస్తుతం మనకందుతున్న స్వేచ్ఛావాయువు ప్రాధాన్యతను తెలిపారు. అనంతరం స్వీట్లను పంపిణీ చేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



భద్రాచలంఅర్బన్: జెండాకు సెల్యూట్ చేస్తున్న ఏఎస్పీ పరితోష్ పంకజ్, (ఇన్‌సెట్) స్వీట్లు పంచుతూ..



చర్ల: సీఆర్‌పీఎఫ్ క్యాంపు కార్యాలయంలో సెల్యూట్ చేస్తున్న కమాండెంట్ ప్రద్యుమ్న్ కుమార్



మణుగూరురూరల్: జాతీయ పతాకానికి వందనం చేస్తున్న మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు



గుండాల: ఆళ్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం..



మణుగూరురూరల్: జెండా ఎగురవేస్తున్న బీటీపీఎస్ సీఈ బిచ్చన్న



దమ్మపేట: స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల వేషధారణలో విద్యార్థులు



మణుగూరురూరల్: జాతీయ జెండా ఎగురవేస్తున్న డీఎస్పీ రాఘవేంద్రరావు



ఏరియా ఇన్‌చార్జ్ జీఎం కృష్ణయ్య ఆధ్వర్యంలో..



గౌతమీనగర్ కాలనీలో గౌరవ వందనం స్వీకరిస్తున్న భారజల కర్మాగారం జీఎం కేవీ.థాలే



భద్రాచలం: జాతీయ జెండాకు వందనం చేస్తున్న రామాలయ ఈఓ, ఉద్యోగులు



గుండాల తహసీల్దార్ రంగా ఆధ్వర్యంలో..



భద్రాచలం: లిటిల్‌ఫ్లవర్స్ పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు..



బూర్గంపాడు పోలీస్‌స్టేషన్‌లో..



భద్రాచలం: ఆర్‌టీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంవీఐ తిరుపతి



మణుగూరురూరల్: నాయకుల వేషధారణలో మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు



అన్నపురెడ్డిపల్లి: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్



గుండాల: పోలీస్ స్టేషన్‌లో సీఐ రవీందర్ ఆధ్వర్యంలో..



దుమ్ముగూడెం: చాచా నెహ్రూ, రుద్రమదేవి వేషధారణలో చిన్నారులు



అశ్వారావుపేటరూరల్: అనంతారం ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు బహుమతుల పంపిణీ..



చండ్రుగొండ: తహసీల్దార్ నాదియాసుల్తానా ఆధ్వర్యంలో..



భద్రాచలం: సెయింట్ పాల్స్ పాఠశాలలో జెండా వందనం చేస్తున్న మోహన్‌రావు, అబ్రహం



కరకగూడెం: డిప్యూటీ తహసీల్దార్ సంధ్య ఆధ్వర్యంలో..



అశ్వాపురం: మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ ముత్తినేని సుజాత



చర్లలోని పోలీస్ స్టేషన్‌లో పోలీసుల ప్రసంగం..



మదర్ థెరిస్సా ట్రస్ట్, మారుతి పారామెడికల్ అకాడమీ ఆధ్వర్యంలో 200 మీటర్ల జెండా ప్రదర్శన

తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరణ

అశ్వాపురం: మండల తహసీల్దార్‌గా రమాదేవి మంగళవారం తహసీల్‌లో బాధ్యతలు స్వీకరించారు. గత 15 రోజుల క్రితం తహసీల్దార్‌ల బదిలీల్లో ఎం ఏ.రాజును బదిలీ చేసి గుండాల తహసీల్దార్‌ను ఇక్కడకు బదిలీ చేశారు. 13 రోజులు గడిచినా ఆమె బాధ్యతలు చేపట్టలేదు. ధ్రువీకరణపత్రాల విషయంలో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. డిప్యూటీ తహసీల్దార్ ప్రతాప్‌కు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. సోమవారం జరిగిన తహసీల్దార్‌ల బదిలీల్లో సుజాతనగర్ తహసీల్దార్ రమాదేవిని ఇక్కడకు బదిలీ చేయగా ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో గతంలో పని చేసిన అనుభవం ఉందని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రతాప్, ఆర్‌ఐలు రాజేశ్వరరావు, నాగమణి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసి నూతన తహసీల్దార్



అశ్వారావుపేటరూరల్: ఎమ్మెల్యే మెచ్చాకు పుష్పగుచ్ఛం ఇస్తున్న తహసీల్దార్ కృష్ణప్రసాద్

అశ్వారావుపేటరూరల్: బదిలీల్లో నూతనంగా వచ్చిన తహసీల్దార్ వనం కృష్ణప్రసాద్ మంగళవారం స్థానిక ఎమ్మెల్యేను క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. భద్రాచలం నుంచి ఇక్కడికి బదిలీపై రాగా, ముందుగా స్థానిక కార్యాలయంలో ఆయన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పోరాట స్ఫూర్తికి తూట్లు

చర్ల: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ, కార్పొరేట్ అనుకూల విధానాలు స్వాతంత్ర్యోద్యమ పోరాట స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మచారి అన్నారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విజయకాలనీలో జరిగిన జనజాగరణ సభలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రభుత్వ రంగం బలోపేతానికి ప్రణాళికాబద్ధమైన కృషి జరిగిందని, దేశ ప్రజల భాగస్వామ్యంతో సమకూర్చిన కీలకమైన పారిశ్రామిక రంగాన్ని, నవరత్న కంపెనీలను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు బీజేపీ ప్రభుత్వం కట్టబెడుతోందని ఆరోపించారు. దేశంలో కుల, మత వివక్షలు, స్త్రీ పురుషుల అసమానతలు, అణగారిన సామాజిక తరగతుల అణిచివేత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి పొడుపుగంటి సమ్మక్క, టీఏజీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు కారం నరేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బందెల చంటి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు టి.కృష్ణ, నాయకులు పామూరు బాలాజీ, వెంకటేశ్వర్లు, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చింతిర్యాల కాలనీలో వైద్య శిబిరం

అశ్వాపురం: మండల పరిధిలోని చింతిర్యాల కాలనీలో వైద్యాధికారి సంకీర్తన ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో నాలుగు బృందాలుగా ఇంటింటి సర్వే చేస్తూ జ్వర బాధితుల నుంచి రక్త నమూనాలు సేకరించి వైద్యశాలకు పంపారు. యాంటీ లార్వాలు, రాఫిడ్ ఫీవర్ సర్వే, నీటి నిల్వలు ఉన్న ప్రదేశాల్లో టిమోపాస్ చేయించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. రాత్రి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భద్రయ్య, సీహెచ్‌ఓ కాంతమ్మ, సూపర్‌వైజర్స్ ఝాన్సిలక్ష్మి, రాజమ్మ, శకుంతల, హెల్త్ అసిస్టెంట్ రాజేష్, కిరణ్, ఆశలు పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం

అశ్వారావుపేటరూరల్: మండలంలోని వడ్డెర రంగాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న గుంజి అనుశ్రీ అనే విద్యార్థిని అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైంది. దీంతో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం విద్యార్థితోపాటు క్రీడల్లో ప్రోత్సహించిన ఉపాధ్యాయుడు బుచ్చిరాజును పాఠశాల హెచ్‌ఎం ఎం.కమలాభాయి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందించారు. కాగా, మండల స్థాయి నుంచి క్రమంగా అనుశ్రీ రాష్ట్ర స్థాయికి చేరింది. కార్యక్రమంలో సర్పంచ్ గోవింద్, కార్యదర్శి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం

భద్రాచలంటౌన్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా భద్రాచలం ఎమ్మెల్యే తనయుడు, కాంగ్రెస్ పార్టీ యువనేత పొదెం మధుచంద్ర పట్టణంలోని ఏఎంసీ కాలనీలోని కహాల్ అనాథ ఆశ్రమంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వేణు, తరుణ్ మిత్ర, వినోద్, మణికంఠ, మని, వినోద్, సందీప్, షారుక్, అభినవ్, విష్ణు, శివ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

దుమ్ముగూడెం: మండలంలోని కాటాయిగూడెం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి కోర్సా లక్ష్మి చదువుల కోసం కిన్నెరసాని ఏపీ ఆర్ఎస్ 1995 బ్యాచ్ ఉపాధ్యాయ, ఉద్యోగ బృందం దాదాపు 30 మంది రూ.30 వేలు ఆర్థిక సాయం మంగళవారం అందజేశారు. టీచర్స్ సొందే రత్నాకర్, పడిగ రామకృష్ణ , రామకోటయ్య, రాజేష్ బొర్రా, ఉద్యోగ బృందం మొడెం వెంకట్, వంక శ్రీను, పడిగా నరసింహరావు, సత్యం, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రహదారులపై మేకలు

దుమ్ముగూడెం: లక్ష్మీనగరం ప్రధాన రహదారిపై మేకలు గుంపులుగా తిరుగుతూ వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ఈ నేపథ్యంలో మేకలు రోడ్డుపై గుంపులుగా ఉండటం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అలాగే అధిక వేగంతో ఇసుక లారీలు వస్తుండటంతో మేకలు సైతం ప్రమాదాలకు గురి అవుతున్నాయి. మేకల యజమానులు వాటిని జాగ్రత్తగా చూసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



లక్ష్మీనగరం ప్రధాన రహదారిపై మేకల గుంపు..

అటెన్షన్ ప్లీజ్

రద్దీని నివారించరూ..!



భద్రాచలం మార్కెట్ రోడ్ నిత్యం రద్దీగా ఉంటుంది. మార్కెట్లో సరుకులు దింపేందుకు వచ్చిన లారీలు, ఆటోలు అక్కడే నిలిపివేస్తున్నారు. మరోవైపు ప్రజలు తమకు కావాల్సిన నిత్యావరాలను ఈ ప్రదేశంలోనే కొనుగోలు చేస్తుంటారు. అలా కొనుగోలుకు వచ్చిన పాదచారులు, ద్విచక్ర వాహనదారులకు నిలిపి ఉంచిన వాహనాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ట్రాఫిక్ నిలిచిపోయి రోడ్డుపైనే వేచి చూడాల్సి వస్తోంది. సంబంధిత అధికారులు స్పందించి రద్దీని నివారించాలని, వ్యాపారులకు అవగాహన కల్పించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

– భద్రాచలంఅర్బన్

ప్రశ్నించాల్సిన అధికారి: శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్సై, భద్రాచలం
ఫోన్ నంబర్: 8712682109